## స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు ది.08-06-2022 బుధవారం సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ i/c,
విజయవాడ, తేది: 06-06-2022. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/27- ది.06-05-2022 శుక్రవారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/28- విజయవాడ నగరపాలక సంస్థ పరధి లో వున్న జిమ్ లు, స్టేడియం లు మరియు స్విమ్మింగ్ ఫూల్స్ నందు 10 మంది జిమ్ కోచ్ లు, ముగ్గురు (3) స్విమ్మింగ్ కోచ్ లు ఒక యోగా కోచ్, మరియు ఒక హాకి కోచ్ మొత్తము కలిపి 15 మంది కోచ్ లు కాంట్రాక్ట్ పద్ధతిపై 2006 సంవత్సరం నుండి పనిచేయుచున్నారు, వారి యొక్క సేవలను విడతల వారీగా పొడిగించుట జరుగుచున్నది, ప్రస్తుతము దిగువ తెలుపబడిన శిక్షకుల కాల పరిమితి మార్చి 2022 నాటికి ముగియనున్నది.

| *క్రమ సంఖ్య* | *శిక్షకుని పేరు* | *సంబంధిత క్రీడ* |
|---|---|---|
| 1 | శ్రీ. ఎం సలీమ్ | జిమ్ కోచ్ |
| 2 | శ్రీ. బి. రమేష్ | జిమ్ కోచ్ |
| 3 | శ్రీ. షేక్ హుస్సేన్ | జిమ్ కోచ్ |
| 4 | శ్రీ. వి. ఆంజనేయులు | జిమ్ కోచ్ |
| 5 | శ్రీ. టి. గణేష్ బాబు | జిమ్ కోచ్ |
| 6 | శ్రీ. ఎస్.కె. వలి | జిమ్ కోచ్ |
| 7 | శ్రీ. ఎస్.కె. అప్సర్ | జిమ్ కోచ్ |
| 8 | శ్రీ. ఐ. విజయకుమార్ | జిమ్ కోచ్ |
| 9 | శ్రీ. డి.వి. శ్రీనివాస్ | జిమ్ కోచ్ |
| 10 | శ్రీ నాయుడు రూపెంద్ర బాబు | జిమ్ కోచ్ గా పనిచేయుచూ మరణించియున్నారు |
| 11 | శ్రీ. ఎ. లక్ష్మణ రావు | స్విమ్మింగ్ కోచ్ |
| 12 | శ్రీ. ఎస్.కె. రఫీ | స్విమ్మింగ్ కోచ్ |
| 13 | శ్రీమతి జి.మేరీ కుసుమ కుమారి | స్విమ్మింగ్ కోచ్ |
| 14 | శ్రీ. కె. రాజశేఖర్ | హాకీ కోచ్ |
| 15 | శ్రీ. కె. సాయిబాబు | యోగా కోచ్ |

పై తెలుపబడినవారిలో శ్రీ నాయుడు రూపెంద్ర బాబు (జిమ్ కోచ్) హార్ట్ స్ట్రోక్ చే ది.03.02.2021న మరణించియున్నారు. మిగిలిన 14 మంది కోచ్ లకు ఒక్కొక్కరికి నెలకు రూ.12,000/- చొప్పన ఒక సంవత్సరమునకు అనగా ఏప్రిల్ 2022 నుండి మార్చి 2023 వరకు పొడిగించవలసినదిగాను మరియు అందులకు అగు వ్యయము 14 మంది కోచ్ లకు x నెలకు రూ.12,000/-చొప్పన x 12 నెలలకు = రూ.20,16,000/-మంజూరు కోరుచున్న ఆఫీసు వారి సూచనను స్థాయి సంఘము వారి ముందుంచటమైనది.
(ఆర్‌సి..స్పోర్ట్స్ /131379/15)

*(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.8, తేది.0**4-04-2022** నందు వాయిదా వేయడమైనది &*
*స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.**13**, తేది.0**6-05-2022** నందు పరిశీలన నిమిత్తము వాయిదా వేయడమైనది)*

3/29- గౌరవ విజయవాడ నగర పాలక సంస్థ కమీషనర్ గారు పర్యటనలో సర్కిల్–1 పరిధిలో ఉన్న 39వ డివిజన్ నందు అసంపూర్తిగా వున్న DSMC స్కూల్ బిల్డింగ్ (సర్వ శిక్ష అభియాన్ బ్లాక్) నందు డోర్స్, విండోస్, బెంచెస్ మరియు అదనముగా క్లాసు రూమ్ లు ఏర్పాటు చేయవలసిందిగా కమీషనర్ గారు అదేశించినారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనా తయారు చేయగా రూ.26.21 లక్షలు వచ్చియున్నది.

అంచనా విలువ రూ.26.21 లక్షల రూపాయలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కోరుచు స్టాండింగ్ కమిటి వారి ఆమోదమునకు ఉంచడమైనది.

| *Sl.No* | *Name of the work* | *Estimate Amount in Lakhs* |
|---|---|---|
| 1 | 39 వ డివిజన్ నందు అసంపూర్తిగా వున్న వాటికి పూర్తి చేయుట గురించి. DSMC స్కూల్ బిల్డింగ్ (సర్వ శిక్ష అభియాన్ బ్లాక్) నందు ప్లస్ట్ రింగ్ డోర్స్, విండోస్, ఫ్లోర్ పెయింటింగ్ | 26. 21 |
| | **మొత్తము** | **26. 21** |

(Rc.E6-106655/2022)

4/30- విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపో మరియు పబ్లిక్ హెల్త్ కు చెందిన ఈ క్రింద చూపిన పాత మరియు పనికిరాని వివిధ సైజుల లోని టైర్లు, ఉపయోగంలో లేని పనికిరాని బ్యాటరీలు, ఉపయోగించని ఐరన్ స్క్రాప్ మెటీరియల్స్, ప్లాస్టిక్ మరియు ఫైబర్, ఓల్డ్ వుడ్ మరియు అల్యూమినియం బాస్కెట్స్ ను ఈ క్రింద చూపబడిన విధముగా టెండర్ కమ్ ఓపెన్ ఆక్షన్ ద్వారా వేలము వేయుట జరిగినది.

| సీ. నెంబర్ | వివరములు | సుమారు పరిమాణం | వాహన వినియోగం | మొత్తం నెంబర్లు/కిలోలు | ఒక్కోటికి రేటు | మొత్తం విలువ రూ. |
|---|---|---|---|---|---|---|
| 1 | పాత మరియు పనికిరాని వివిధ సైజుల లోని టైర్లు | 10.00 x 20.00 | **Big Tippers** | 200 నెంబర్లు | 543 | 81450 |
| | | 8.25 X 16.00 | **Dumper Placers** | | 543 | 27150 |
| | | | మొత్తము టైర్లు | **200** | | 1,08,600/- |
| | | | | | మొత్తము విలువ | **1,08,600.00** |
| 2 | ఉపయోగంలో లేని పనికిరాని బ్యాటరీలు | 150AH, ప్రతి బ్యాటరీ బరువు | 800 కిలోలు | | 50 | 40000/- |
| | | 100AH, ప్రతి బ్యాటరీ బరువు | | | | |
| | | 80AH, ప్రతి బ్యాటరీ బరువు | | | | |
| | | 70AH, ప్రతి బ్యాటరీ బరువు | | | | |
| | | 40AH, ప్రతి బ్యాటరీ బరువు | | | | |
| | | | మొత్తము బ్యాటరీలు | **57** | | |
| | | | | | మొత్తము విలువ | **40,000.00** |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 3 | ఉపయోగించని ఐరన్ స్క్రాప్ మెటీరియల్స్ 1 లాట్ | వెహికల్ డిపో నందు వాహనముల యొక్క దెబ్బతిన్న విడి భాగాలు<br>వెహికల్ డిపో నందు గల దెబ్బతిన్న డంపర్ బిన్స్, ట్రై సైకిల్స్, కంపాక్టర్ బిన్స్, టౌన్ ప్లానింగ్ బోర్డ్స్ మరియు ఇతరములు<br>పార్క్ సెక్షన్ దెబ్బతిన్న ప్లే ఎక్విప్మెంట్స్, గేట్స్ మరియు తొలగించబడిన ఫెన్సింగ్ మరియు ఇతరములు<br>పి.హెచ్ సెక్షన్ ఫోర్ టీత్ దంతీస్<br>పి.హెచ్ సెక్షన్ సింగల్ టీత్ దంతీస్<br>పి.హెచ్ సెక్షన్ బిగ్ స్పెడ్స్<br>పి.హెచ్ సెక్షన్ సిక్లేస్ | 13051 కిలోలు | 25 | 326275 |
| | | | | మొత్తము విలువ | **3,26,275.00** |
| 4 | ప్లాస్టిక్ మరియు ఫైబర్ 1 లాట్ | పార్క్ సెక్షన్ ప్లే ఎక్విప్మెంట్స్<br>పి.హెచ్ సెక్షన్ ప్లాస్టిక్ డస్ట్ బీన్ క్యాప్స్ | 1507 కిలోలు | 13.25 | 19968.00 |
| | | | | మొత్తము విలువ | **19,968.00** |
| 5 | పి.హెచ్ సెక్షన్ ఓల్డ్ వుడ్ 1 లాట్ | కటింగ్ బ్రాంచెస్<br>ఓల్డ్ ఫర్నిచర్ | 37000 కిలోలు | 1.80 | 66,600.00 |
| | | | | మొత్తము విలువ | **66,600.00** |
| 6 | ఓల్డ్ వుడ్ ప్లే ఎక్విప్మెంట్ ఐటమ్స్ 1 లాట్ | | 500 కిలోలు | 5.00 | 2,500.00 |
| | | | | మొత్తము విలువ | **2,500.00** |
| 7 | పి.హెచ్ సెక్షన్ అల్యూమినియం బాస్కెట్స్ 1 లాట్ | | 1490 కిలోలు | 70.00 | 1,04,300.00 |
| | | | | మొత్తము విలువ | **1,04,300.00** |
| | | | | మొత్తము విలువ | **6,68,243.00** |

పైన చూపిన సామాగ్రిని టెండర్ కమ్ ఓపెన్ ఆక్షన్ ద్వారా విక్రయించుటకు టెండర్లు పిలువడం జరిగినది. ది.10.05.2022 సాయంత్రం 4 గం.లకు టెండర్లు మరియు ఓపెన్ ఆక్షన్ వెహికల్ డిపో లోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ -IV గారి ఛాంబర్ నందు ఈ దిగువ పేర్కొనబడిన టెండర్ కమ్ ఓపెన్ ఆక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.

టెండర్ కమ్ ఓపెన్ ఆక్షన్ కమిటీ సభ్యులు

| | | |
|---|---|---|
| 1 | Sri E. Ashok Mourya | Examiner of Accounts, Member |
| 2 | Sri P.V.K.Bhaskar | Superintending Engineer (Projects) |
| 3 | Sri K.Koteswara Rao | Executive Engineer –IV (Vehicles)<br>Member – Cum – Convener |

ది.10.05.2022 సాయంత్రం 4 గం.లకు టెండర్ కమ్ ఓపెన్ ఆక్షన్ నందు ఈ క్రింద చూపబడిన విధముగా రేట్లను కోట్ చేయుట జరిగినది.

**1. పాత మరియు పనికిరాని వివిధ సైజుల లోని టైర్లు (200 నెంబర్లు)**

వి.యమ్.సి. నిరాశ విలువ: రూ.**1,08,600/-**

| Sl. No | Name of the bidder | Rate offered in Open auction | Rate quoted in seal tender | Highest rate | | Remarks |
|---|---|---|---|---|---|---|
| | | | | Open auction | Seal tender | |
| 1 | M/s Sri Venkata Sai Traders | - | 40,000/- | | | |
| 2 | M/s A.R Traders | - | | | | |
| 3 | M/s Sk.Ibriheem | 1,10,000/- | 1,70,000/- | | | |
| 4 | M/s Baji Baba Enterprises | **1,85,000/-** | 1,00,000/- | | | |
| 5 | M/s Yukay Enterprises | - | 44,000/- | | | |
| 6 | M/s Iron Traders | - | **1,87,200/-** | | **1,87,200/-** | అత్యధిక టెండర్ దారుడు |
| 7 | Sri. Dhanunjaya | 1,82,000/- | 1,21,000/- | | | |
| 8 | M/s Sufi Steels | 1,32,000/- | 20,200/- | | | |
| 9 | M/s Sai Durga Traders | 1,51,000/- | 1,50,000/- | | | |
| 10 | M/s Raju Iron Scrap | | | | | |
| 11 | Sri. G.Nageswara Rao | | | | | |
| 12 | M/s Best Steel Traders | | | | | |

పై ఐటమ్ నకు వేలంపాట నందు M/s.బాజీ బాబా ఎంటర్ ప్రైజస్, విజయవాడ వారు రూ.1,85,000/- లను కోట్ చేసినారు. మరియు సీల్డు టెండర్లు నందు M/s.ఐరన్ ట్రేడర్స్, విజయవాడ అత్యధిక టెండర్ రేటు రూ.1,87,000/- లను కోట్ చేసినారు. కమిటీ వారు అత్యధిక రేటును ఆఫర్ చేసిన M/s.ఐరన్ ట్రేడర్స్, విజయవాడ వారికి పై మెటీరియల్స్ ను ఇచ్చుటకు సిఫార్స్ చేసినారు.

**2. ఉపయోగంలో లేని పనికిరాని బ్యాటరీలు (57 నెంబర్లు)**

నిరాశ విలువ: రూ.**40,000/-**

| Sl. No | Name of the bidder | Rate offered in Open auction | Rate quoted in seal tender | Highest rate | | Remarks |
|---|---|---|---|---|---|---|
| | | | | Open auction | Seal tender | |
| 1 | M/s Sri Venkata Sai Traders | - | 76,800/- | | | |

| Sl. No | Name of the bidder | Rate offered in Open auction | Rate quoted in seal tender | Highest rate | | Remarks |
|---|---|---|---|---|---|---|
| | | | | Open auction | Seal tender | |
| 2 | M/s A.R Traders | - | 48,000/- | | | |
| 3 | M/s Sk.Ibriheem | - | | | | |
| 4 | M/s Baji Baba Enterprises | **1,50,000/-** | | **1,50,000/-** | | అత్యధిక పాటదారుడు |
| 5 | M/s Yukay Enterprises | - | 1,25,000/- | | | |
| 6 | M/s Iron Traders | 1,40,000/- | 88,000/- | | | |
| 7 | Sri. Dhanunjaya | 1,47,000/- | 84,000/- | | | |
| 8 | M/s Sufi Steels | 1,02,000/- | 64,000/- | | | |
| 9 | M/s Sai Durga Traders | 43,000/- | 81,600/- | | | |
| 10 | M/s Raju Iron Scrap | 59,000/- | | | | |
| 11 | Sri. G.Nageswara Rao | - | | | | |
| 12 | M/s Best Steel Traders | - | | | | |

పై ఐటమ్ నకు వేలంపాట నందు M/s.బాజీ బాబా ఎంటర్ ప్రైజస్, విజయవాడ అత్యధిక టెండర్ రేటు రూ.1,50,000/- లను కోట్ చేసినారు మరియు సీల్డు టెండర్లు నందు M/s.యు.కె.ఎంటర్ ప్రైజస్, విజయవాడ రూ.1,25,000/- లను కోట్ చేసినారు. కమిటీ వారు అత్యధిక రేటు ఆఫర్ చేసిన **M/s.బాజీ బాబా ఎంటర్ ప్రైజస్, విజయవాడ వారికీ పై మెటీరియల్స్ ను ఇచ్చుటకు సిఫార్స్ చేసినారు.**

**3. ఉపయోగించని ఐరన్ స్క్రాప్ మెటీరియల్స్ 1 లాట్ (13051 కిలోలు)**

**నిరాశ విలువ: రూ.3,26,275/-**

| Sl. No | Name of the bidder | Rate offered in Open auction | Rate quoted in seal tender | Highest rate | | Remarks |
|---|---|---|---|---|---|---|
| | | | | Open auction | Seal tender | |
| 1 | M/s Sri Venkata Sai Traders | **-** | 4,30,683/- | | | |
| 2 | M/s A.R Traders | - | | | | |
| 3 | M/s Sk.Ibriheem | - | | | | |
| 4 | M/s Baji Baba Enterprises | **6,71,000/-** | 2,87,122/- | **6,71,000/-** | | అత్యధిక పాట దారుడు |
| 5 | M/s Yukay Enterprises | - | 5,00,636/- | | | |
| 6 | M/s Iron Traders | - | 4,94,110/- | | | |
| 7 | Sri. Dhanunjaya | 6,70,000/- | | | | |
| 8 | M/s Sufi Steels | 5,15,000/- | 4,95,938/- | | | |
| 9 | M/s Sai Durga Traders | 4,21,000/- | 4,95,938/- | | | |
| 10 | M/s Raju Iron Scrap | - | | | | |
| 11 | Sri. G.Nageswara Rao | - | | | | |
| 12 | M/s Best Steel Traders | - | | | | |

పై ఐటమ్ నకు వేలంపాట నందు M/s.బాజీ బాబా ఎంటర్ ప్రైజస్, విజయవాడ అత్యధిక టెండర్ రేటు రూ.6,71,000/- లను కోట్ చేసినారు మరియు సీల్డు టెండర్లు యందు M/s.యు.కె.ఎంటర్ ప్రైజస్, విజయవాడ వారు రూ.5,00,636/- లను కోట్ చేసినారు. కమిటీ వారు అత్యధిక రేటును ఆఫర్ చేసిన **M/s.బాజీ బాబా ఎంటర్ ప్రైజస్, విజయవాడ వారికి పై మెటీరియల్స్ ను ఇచ్చుటకు సిఫార్స్ చేసినారు.**

**4. ప్లాస్టిక్ మరియు ఫైబర్ 1 లాట్ (1507 కిలోలు)**

నిరాశ విలువ: రూ.**19,968/-**

| No | Name of the bidder | Rate offered in Open auction | Rate quoted in seal tender | Highest rate | | Remarks |
|---|---|---|---|---|---|---|
| | | | | Open auction | Seal tender | |
| 1 | M/s Sri Venkata Sai Traders | - | 18,084/- | | | |
| 2 | M/s A.R Traders | - | | | | |
| 3 | M/s Sk.Ibriheem | - | | | | |
| 4 | M/s Baji Baba Enterprises | **28,000/-** | 9,042/- | **28,000/-** | | అత్యధిక పాట దారుడు |
| 5 | M/s Yukay Enterprises | - | 15,070/- | | | |
| 6 | M/s Iron Traders | - | | | | |
| 7 | Sri. Dhanunjaya | 27,000/- | 15,000/- | | | |
| 8 | M/s Sufi Steels | - | 3,014/- | | | |
| 9 | M/s Sai Durga Traders | - | | | | |
| 10 | M/s Raju Iron Scrap | | | | | |
| 11 | Sri. G.Nageswara Rao | | | | | |
| 12 | M/s Best Steel Traders | | | | | |

పై ఐటమ్ నకు వేలంపాట నందు M/s.బాజీ బాబా ఎంటర్ ప్రైజస్, విజయవాడ వారు అత్యధిక టెండర్ రేటు రూ.28,000/- లను కోట్ చేసినారు మరియు సీల్డు టెండర్లు యందు M/s.శ్రీ వెంకట సాయి ట్రేడర్స్, విజయవాడ వారు రూ.18,084/- లను కోట్ చేసినారు. కమిటీ వారు అత్యధిక రేటును ఆఫర్ చేసిన M/s.**బాజీ బాబా ఎంటర్ ప్రైజస్**, విజయవాడ వారికి పై మెటీరియల్స్ ను ఇచ్చుటకు సిఫార్స్ చేసినారు.

**5. పి.హెచ్ సెక్షన్ ఓల్డ్ వుడ్ 1 లాట్ (37000 కిలోలు)**

నిరాశ విలువ: రూ.**66,600/-**

| Sl. No | Name of the bidder | Rate offered in Open auction | Rate quoted in seal tender | Highest rate | | Remarks |
|---|---|---|---|---|---|---|
| | | | | Open auction | Seal tender | |
| 1 | M/s Sri Venkata Sai Traders | - | **1,11,000/-** | | **1,11,000/-** | అత్యధిక టెండర్ దారుడు |
| 2 | M/s A.R Traders | - | | | | |
| 3 | M/s Sk.Ibriheem | - | | | | |
| 4 | M/s Baji Baba Enterprises | - | 74,000/- | | | |
| 5 | M/s Yukay Enterprises | - | | | | |
| 6 | M/s Iron Traders | - | | | | |
| 7 | Sri. Dhanunjaya | - | 74,000/- | | | |
| 8 | M/s Sufi Steels | - | | | | |
| 9 | M/s Sai Durga Traders | - | | | | |

| Sl. No | Name of the bidder | Rate offered in Open auction | Rate quoted in seal tender | Highest rate | | Remarks |
|---|---|---|---|---|---|---|
| | | | | Open auction | Seal tender | |
| 10 | M/s Raju Iron Scrap | - | | | | |
| 11 | Sri. G.Nageswara Rao | - | | | | |
| 12 | M/s Best Steel Traders | - | | | | |

పై ఐటమ్ నకు సీల్డు టెండర్లు నందు M/s.శ్రీ వెంకట సాయి ట్రేడర్స్, విజయవాడ వారు అత్యధిక టెండర్ రేటు రూ.1,11,000/- లను కోట్ చేసినారు మరియు వేలంపాట యందు ఎవరూ పాల్గొనలేదు. కావున కమిటీ వారు అత్యధిక రేటును ఆఫర్ చేసిన M/s.శ్రీ వెంకట సాయి ట్రేడర్స్, విజయవాడ వారికి పై మెటీరియల్స్ ను ఇచ్చుటకు సిఫార్స్ చేసినారు.

**6. ఓల్డ్ వుడ్ ప్లే ఎక్విప్మెంట్ ఐటమ్స్ 1 లాట్ (500 కిలోలు)**

నిరాశ విలువ: రూ.**2,500/-**

| Sl. No | Name of the bidder | Rate offered in Open auction | Rate quoted in seal tender | Highest rate | | Remarks |
|---|---|---|---|---|---|---|
| | | | | Open auction | Seal tender | |
| 1 | M/s Sri Venkata Sai Traders | - | **1,500/-** | | | |
| 2 | M/s A.R Traders | - | | | | |
| 3 | M/s Sk.Ibriheem | - | | | | |
| 4 | M/s Baji Baba Enterprises | - | 1,000/- | | | |
| 5 | M/s Yukay Enterprises | - | | | | |
| 6 | M/s Iron Traders | - | | | | |
| 7 | Sri. Dhanunjaya | - | 500/- | | | |
| 8 | M/s Sufi Steels | - | | | | |
| 9 | M/s Sai Durga Traders | - | | | | |
| 10 | M/s Raju Iron Scrap | - | | | | |
| 11 | Sri. G.Nageswara Rao | - | | | | |
| 12 | M/s. Best Steel Traders | - | | | | |

పై ఐటమ్ నకు సీల్డు టెండర్లు యందు M/s. శ్రీ వెంకట సాయి ట్రేడర్స్, విజయవాడ వారు రూ.1,500/- లను కోట్ చేసినారు మరియు వేలంపాట యందు ఎవరు పాల్గొనలేదు. కమిటీ వారు అత్యధిక రేటు రానందున పై మెటీరియల్స్ ను మరల టెండర్ పిలుచుటకు సిఫార్స్ చేసినారు.

**7. పి.హెచ్ సెక్షన్ అల్యూమినియం బాస్కెట్స్ 1 లాట్ (1490 కిలోలు)**

నిరాశ విలువ: రూ.**1,04,300/-**

| Sl. No | Name of the bidder | Rate offered in Open auction | Rate quoted in seal tender | Highest rate | | Remarks |
|---|---|---|---|---|---|---|
| | | | | Open auction | Seal tender | |
| 1 | M/s Sri Venkata Sai Traders | - | 2,24,990/- | | | |
| 2 | M/s A.R Traders | - | | | | |
| 3 | M/s Sk.Ibriheem | - | | | | |
| 4 | M/s Baji Baba Enterprises | **3,13,000/-** | 1,19,200/- | **3,13,000/-** | | |

| Sl. No | Name of the bidder | Rate offered in Open auction | Rate quoted in seal tender | Highest rate | | Remarks |
|---|---|---|---|---|---|---|
| | | | | Open auction | Seal tender | |
| 5 | M/s Yukay Enterprises | | 2,38,400/- | | | |
| 6 | M/s Iron Traders | | 2,30,950/- | | | |
| 7 | Sri. Dhanunjaya | 3,12,000/- | 2,23,500/- | | | |
| 8 | M/s Sufi Steels | 3,05,000/- | 2,32,440/- | | | |
| 9 | M/s Sai Durga Traders | 2,11,000/- | 2,23,500/- | | | |
| 10 | M/s Raju Iron Scrap | | | | | |
| 11 | Sri. G.Nageswara Rao | | | | | |
| 12 | M/s Best Steel Traders | | | | | |

పై ఐటమ్ నకు వేలంపాట నందు M/s.బాజీ బాబా ఎంటర్ ప్రైజస్, విజయవాడ వారు రూ.3,13,000/- లను కోట్ చేసినారు మరియు సీల్డు టెండర్లు యందు M/s.యు.కె.ఎంటర్ ప్రైజస్, విజయవాడ వారు రూ.2,38,400/- లను కోట్ చేసినారు. కమిటీ వారు అత్యధిక రేటును ఆఫర్ చేసిన M/s.బాజీ బాబా ఎంటర్ ప్రైజస్, విజయవాడ వారికి పై మెటీరియల్స్ ను ఇచ్చుటకు సిఫార్స్ చేసినారు.

కావున ఈ దిగువ "పాత మరియు పనికిరాని వివిధ సైజుల లోని టైర్లు, ఉపయోగంలో లేని పనికిరాని బ్యాటరీలు, ఉపయోగించని ఐరన్ స్క్రాప్ మెటీరియల్స్, ప్లాస్టిక్ మరియు ఫైబర్, ఓల్డ్ వుడ్ మరియు అల్యూమినియం బాస్కెట్స్" ను టెండర్ మరియు వేలము కమిటీ వారు ఈ క్రింది సుచించిన విధముగా టెండర్ కమ్ ఆక్షన్ ద్వారా వచ్చిన గరిష్ట ధర కోట్ చేసిన టెండర్ / పాటదారుడు నకు ఖరారు చేసి వర్క్ ఆర్డర్ ఇచ్చుటకు సీఫార్స్ చేసినారు.

| వరుస సంఖ్య (1) | వివరములు (2) | పరిమాణం (3) | నిరాశ విలువ (4) | ఓపెన్ ఆక్షన్ నందు అత్యదిక రేటు కోట్ చేసిన విలువ రూ. (5) | సీల్డ్ టెండర్ నందు అత్యదిక రేటు కోట్ చేసిన విలువ రూ. (6) | అత్యదిక పాటదారులు మరియు కోట్ చేసిన విలువ రూ. (7) |
|---|---|---|---|---|---|---|
| 1 | పాత మరియు పనికిరాని వివిధ సైజుల లోని టైర్లు | 200 నెంబర్లు | 1,08,600/- | 1,85,000/- | 1,87,200/- | M/s.ఐరన్ ట్రేడర్స్ రూ. 1,87,200/- |
| 2 | ఉపయోగంలో లేని పనికిరాని బ్యాటరీలు | 57 నెంబర్లు | 40,000/- | 1,50,000/- | 1,25,000/- | M/s. బాజీ బాబా ఎంటర్ ప్రైజస్ రూ.1,50,000/- |
| 3 | ఉపయోగించని ఐరన్ స్క్రాప్ మెటీరియల్స్ | 13,051 కిలోలు | 3,26,275/- | 6,71,000/- | 5,00,636/- | M/s బాజీ బాబా ఎంటర్ ప్రైజస్ రూ.6,71,000/- |
| 4 | ప్లాస్టిక్ మరియు ఫైబర్ **1 లాట్** | 1,507 కిలోలు | 19,968/- | 28,000/- | 18,084/- | M/s.బాజీ బాబా ఎంటర్ ప్రైజస్ రూ.28,000/- |
| 5 | పి.హెచ్ సెక్షన్ ఓల్డ్ వుడ్ **1 లాట్** | 37,000 కిలోలు | 66,600/- | వేలం పాట యందు ఎవరు పాల్గొనలేదు | 1,11,000/- | M/s.శ్రీ వెంకట సాయి ట్రేడర్స్ రూ.1,11,000/- |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 6 | ఓల్డ్ వుడ్ ప్లే ఎక్విప్మెంట్ ఐటమ్స్ 1 లాట్ | 500 కిలోలు | 2,500/- | వేలం పాట యందు ఎవరు పాల్గొనలేదు | 1,500/- | అత్యధిక రేటు రాలేదు |
| 7 | పి.హెచ్ సెక్షన్ అల్యూమినియం బాస్కెట్స్ 1 లాట్ | 1,490 కిలోలు | 1,04,300/- | 3,13,000/- | 2,38,400/- | M/s.బాజీ బాబా ఎంటర్ ప్రైజస్ రూ.3,13,000/- |

కావున సదరు "పాత మరియు పనికిరాని వివిధ సైజుల లోని టైర్లు, ఉపయోగంలో లేని పనికిరాని బ్యాటరీలు, ఉపయోగించని ఐరన్ స్క్రాప్ మెటీరియల్స్, ప్లాస్టిక్ మరియు ఫైబర్ మరియు అల్యూమినియం బాస్కెట్స్" ను పైన పేర్కొనబడిన విధముగా వరుస నెం.1,2,3,4,5 & 7 స్క్రాప్ మెటీరియల్స్ ను వాటి ఎదురుగా పేర్కొనబడిన ఎక్కువ ధరను కోట్ చేసిన టెండర్ / పాటదారుడు నకు ఖరారు చేసి వర్క్ ఆర్డర్ ఇచ్చుటకు స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ముందుంచడమైనది.
(ఆర్.సి.వి1-101430/2022)

5/31- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన కబేళా (Slaughter House)ను సంవత్సర కాలమునకు లీజుకు యిచ్చుటకుగాను ది.24-02-2022న గల టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును ది.25-02-2022న ప్రజాశక్తి దినపత్రిక సిటీ ఎడిషన్ నందు ప్రకటన యివ్వడమైనది. సదరు ప్రకటన ప్రకారము ది.17-03-2022న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించడమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలములో పాల్గొనిన ఏకైక టెండరుదారు ఆఫర్ చేసిన లీజు మొత్తము యొక్క వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి.

| వ. నెం. | టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన అప్ సెట్ వాల్యూ రూ. | సీల్డ్ టెండరు నందు ఆఫర్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | EMD Rs. |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీమతి పరిమి ఉమామహేశ్వరి, విజయవాడ, సెల్ నెం. 6301904799 | 18,15,000/- | **24,13,000/-** | - | 4,53,750/- |

కావున, దాఖలు చేయబడిన టెండరు నందు సదరు టెండరుదారు రూ.24,13,000/-లు ఆఫర్ చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన మొత్తమునకు రూ.5,98,000/-లు అదనముగా ఆఫర్ చేసియున్నారు. శ్రీమతి పరిమి ఉమామహేశ్వరి, విజయవాడ వారు పైన తెలిపిన విధముగా హెచ్చు మొత్తము ఆఫర్ చేసినందున కబేళాను సంవత్సర కాలమునకు రూ.24,13,000/-లకు లీజుకు యిచ్చుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N5-111007/2014)

6/32- శ్రీమతి జి.గీతామని గారు తన అర్జీ నందు తన భర్త గారైన శ్రీ జి.సామ్యుల్, TS యస్.యం.ఆర్., కోడ్ నెం.6586 విజయవాడ నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సెక్షన్ నందు పని చేస్తూ ది:28-01-2020న మరణించినారనియు తన భర్తకు రావలసిన G.O.Ms.No.26 ఫైనాన్స్ (HR-I Plg & Policy) డిపార్టుమెంటు, తేది:19-02-2019 ప్రకారము ఎక్స్ గ్రేషియా, మట్టిఖర్చులు, డెత్ బెనిఫిట్స్ తనకు ఇవ్వడానికి తన పిల్లలకు ఎటువంటి అభ్యంతరము లేదని తెలియజేస్తూ డెత్ బెనిఫిట్స్ అన్ని తనకు ఇప్పించవలసినదిగా కోరినారు.

సదరు, శ్రీ జి.సామ్యుల్, TS యస్.యం.ఆర్., వారు టౌన్ ప్లానింగ్ సెక్షన్ నందు పని చేస్తూ ది:28-01-2020న మరణించినందున వారి భార్య 1) మరణధృవీకరణ పత్రము, జనన, మరణ రిజిస్ట్రారు, మునిసిపల్ కార్పోరేషన్, విజయవాడ వారిచే జారీ చేయబడినది 2) ది:04-02-2022న గల నోటరీ అఫిడవిట్ 3) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రెవిన్యూ డిపార్టుమెంటు వారు ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్ ను, విజయవాడ సెంట్రల్, గాంధీనగర్, తహసిల్దార్ వారిచే

జారీ చేయబడినది. APESD 44698432, అప్లికేషను నెం.FAMC012203120099, తేది:29-01-2022న గల సర్టిఫికెట్స్ అన్నీ అర్జీతో పాటు సమర్పించియున్నారు.

G.O.Ms.No.26 ఫైనాన్స్ (HR-I Plg & Policy) డిపార్టుమెంటు, తేది:19-02-2019 ప్రకారము NMRs/Daily Wage/Full Time/Part Time/Contingent employees వారికి ది:25-11-1993నకు ముందు సర్వీసులో ఉండి చనిపోయిన వారికి ఈ క్రింది తెలిపిన ఎక్స్ గ్రేషియా మరియు మట్టి ఖర్చులు చెల్లించవలసియున్నది. కౌన్సిల్ వారి తీర్మానము నెం.71, తేది:22-06-2019న సదరు జి.ఓ.ను రికార్డు చేస్తూ తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించినారు.

1) మట్టిఖర్చులు - రూ.15,000/-
2) ఎక్స్ గ్రేషియా - రూ.2,00,000/-

సదరు ఉద్యోగి ది:02-11-1990న అపాయింటుమెంటు అయినందున, వారి భార్యయైన శ్రీమతి జి.గీతామని వారికి పై తెలిపిన మట్టిఖర్చులు మరియు ఎక్స్ గ్రేషియా చెల్లించవలసియున్నది.

పై తెలిపిన విధముగా, మట్టిఖర్చులు రూ.15,000/- మరియు ఎక్స్ గ్రేషియా రూ.2,00,000/- వెరసి మొత్తము రూ.2,15,000/-లను (అక్షరాల రెండు లక్షల పదిహేను వేల రూపాయిలు మాత్రమే) శ్రీమతి జి.గీతామని, భర్త లేటు జి.సామ్యుల్, TS యన్.యం.ఆర్., కు చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(C5-103709/2022 E.No.935084)

7/33- ది.30.05.2022 నాటి ఎన్.టి.ఆర్. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ విజయవాడ వారి లేఖను అనుసరించి ఎన్.టి.ఆర్. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ విజయవాడ వారు విద్యార్ధులకు బాడ్మింటన్ నందు వేసవి శిక్షణ ఇచ్చుటకు గాను ది.04.05.2022 నుండి ది.31.05.2022 వరకు ఉదయం 10 గం.ల నుండి మ.1 గం. వరకు మరియు సా.4 గం.ల నుండి రాత్రి 7 గం.ల వరకు (ప్రతి సభ్యునికి, ఒక గంట చొప్పన ప్రతి నెల రూ.500/- నగర పాలక సంస్థకు చెల్లించు పద్ధతిన) చెన్నుపాటి రామకోటయ్య నగర పాలక సంస్థ ఇండోర్ స్టేడియంను స్థాయి సంఘము వారి అనుమతితో కేటాయించుట జరిగియున్నది.

సదరు వేసవి శిక్షణా కార్యక్రమము చెన్నుపాటి రామకోటయ్య నగర పాలక సంస్థ ఇండోర్ స్టేడియం నందు మరియొక నెల పాటు అనగా ది.01.06.2022 నుండి ది.30.06.2022 వరకు ఉదయం 10గం.ల నుండి మ.1 గం. వరకు మరియు సా.4 గం.ల నుండి రాత్రి 7 గం.ల వరకు (ప్రతి సభ్యునికి, ఒక గంట చొప్పన ప్రతి నెల రూ.500/- నగర పాలక సంస్థకు చెల్లించు పద్ధతిన) ఎన్.టి.ఆర్. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ విజయవాడ వారికి కేటాయించుటకు గాను అనుమతి కొరకు ఆఫీసు వారి సూచనను స్థాయి సంఘము వారి ముందుంచటమైనది.
(ఆర్‌సి..స్పోర్ట్స్ /132656/2012)

8/34- శ్రీమతి డి.నవరాజ్యం గారు తన అర్జీ నందు తన భర్త గారైన శ్రీ డి.చిట్టిబాబు, TS యన్.యం.ఆర్., కోడ్ నెం.6562 విజయవాడ నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ సెక్షన్ నందు పని చేస్తూ ది:10-06-2021న ఆక్సిడెంటుకు గురై మరణించినారనియు తన భర్తకు రావలసిన G.O.Ms.No.26 ఫైనాన్స్ (HR-I Plg & Policy) డిపార్టుమెంటు, తేది:19-02-2019 ప్రకారము ఎక్స్ గ్రేషియా, మట్టిఖర్చులు, డెత్ బెనిఫిట్స్ తనకు ఇవ్వడానికి తన పిల్లలకు ఎటువంటి అభ్యంతరము లేదని తెలియజేస్తూ డెత్ బెనిఫిట్స్ అన్ని తనకు ఇప్పించవలసినదిగా కోరినారు.

సదరు, శ్రీ డి.చిట్టిబాబు, TS యన్.యం.ఆర్., వారు ఇంజినీరింగ్ సెక్షన్ నందు పని చేస్తూ ది:10-06-2021న మరణించినందున 1) మరణధృవీకరణ పత్రము, జనన, మరణ రిజిస్ట్రారు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, గుంటూరు వారిచే జారీ చేయబడినది 2) ది:24-09-2021న గల నోటరీ అఫిడవిట్స్ 3) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రెవిన్యూ డిపార్టుమెంటు వారు ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్ ను, విజయవాడ (నార్త్), అజిత్ సింగ్ నగర్ తహసిల్దార్ వారిచే జారీ చేయబడినది నెం. GWSB 15893853, అప్లికేషను నెం.FAMC012102794631, తేది:24-09-2021 4) స్టేషన్

హౌస్ ఆఫీసర్, కలిదిండి వారిచే జారీ చేయబడిన ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ మరియు శవపంచనామ మొదలుగునవి సర్టిఫికెట్స్ అన్నీ అర్జీతో పాటు సమర్పించియున్నారు.

G.O.Ms.No.26 ఫైనాన్స్ (HR-I Plg & Policy) డిపార్టుమెంటు, తేది:19-02-2019 ప్రకారము సదరు NMRs/Daily Wage/Full Time/Part Time/Contingent employees వారికి ది:25-11-1993నకు ముందు సర్వీసులో ఉండి చనిపోయిన వారికి, సదరు మరణించిన ఉద్యోగి ది:28-07-1989న అపాయింటుమెంటు అయినట్లుగా NMR ఫైలు నందు లభ్యమైన ఆధారములను బట్టి తెలుస్తుంది. వారి కుటుంబ సభ్యులకు, సదరు జి.ఓ.ప్రకారం ఈ క్రింది తెలిపిన వాటిని చెల్లించుటకు అర్హత కలిగి ఉన్నందున వారి కుటుంబ సభ్యులకు చెల్లించుటకుగాను పరిశీలనార్థము ఉంచడమైనది.

1) మట్టిఖర్చులు - రూ.15,000/-
2) ఎక్స్ గ్రేషియా - రూ.5,00,000/- (ఆక్సిడెంటుతో మరణించినందున)

కౌన్సిల్ వారి తీర్మానము సెం.71, తేది:22-06-2019న జి.ఓ.ను రికార్డు చేస్తూ తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

కావున, మట్టిఖర్చులు రూ.15,000/- మరియు ఎక్స్ గ్రేషియా రూ.5,00,000/- (ఆక్సిడెంటుతో మరణించినందున) పెరసి మొత్తము రూ.5,15,000/-లను (అక్షరాల ఐదు లక్షల పదిహేను వేల రూపాయిలు మాత్రమే) శ్రీమతి డి.నవరాజ్యం, భర్త లేటు డి.చిట్టిబాబు, TS యన్.యం.ఆర్., కు చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(C5-116710/2021 E.No.907914 New No.5669)

9/35- విజయవాడ నగర పాలక సంస్థ నగర పౌరుల సమస్యలను పరిష్కరించు క్రమములో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని సమస్యను త్వరితగతిలో పరిష్కరించుటకు అవసరమగు అన్ని చర్యలను తీసుకొనుట జరుగుచున్నది. నగరపాలక సంస్థ నందు గతములోనే కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయుట జరిగినది. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నగరములోని అనేక కార్యక్రమములను మానిటర్ చేయుట, సమస్యలను గుర్తించుట జరుగుచున్నది. ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు సోషల్ మీడియా అనగా వాట్సప్, ఫేస్ బుక్, టెలిగ్రాం మొదలగు సాధనముల ద్వారా వచ్చు సమస్యలను సంబంధిత అధికారులకు చేరవేసి సమస్యను త్వరితగతిన పరిష్కరించుట జరుగుచున్నది. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఈ క్రింది పనులను మానిటర్ చేయుట జరుగుచున్నది.

1. సోషల్ మీడియా (వాట్సప్, ఫేస్ బుక్, టెలిగ్రాం) ద్వారా వచ్చు సమస్యలను సంబంధిత అధికారులకు చేరవేయుట మరియు మానిటర్ చేయుట
2. Web Crawler ద్వారా నగర పాలక సంస్థ పై వచ్చు వార్తలను గుర్తించుట
3. CC కెమెరాలు మరియు డ్రోన్ కెమెరాల చిత్రాలను మరియు వీడియోలను మానిటర్ చేయుట
4. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, వాటర్ టాంకర్ వాహనముల ట్రాకింగ్ చేయుట
5. డాష్ బోర్డును అప్డేట్ చేయుట
6. స్పందన, 103, గ్రీవెన్స్ లు, SLA ల పరిష్కారము లకు సంబంధిత అధికారులతో మానిటర్ చేయుట
7. అనేక ప్రాజెక్ట్ లకు సంబంధించి ప్రగతిని మానిటర్ చేయుట
8. వాతావరణ పరిస్థితులను మానిటర్ చేయుట
9. ట్రాఫిక్ మేనేజ్మెంట్

దీని నిమిత్తము Dt.10-02-2021, SCR No.148 నందు స్థాయీ సంఘం వారి ఆమోదముతో ఈ క్రింది సేవలను కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు అవుట్ సోర్సింగ్ పద్ధతిలో వినియోగించుకొనుట జరుగుచున్నది.

1. టీం లీడర్స్ --- 2
2. టెక్నికల్ ఆపరేటర్లు --- 2
3. నెట్వర్క్ ఇంజనీర్ --- 1

పై సిబ్బంది సేవలను వినియోగించుకొనుట ద్వారా నగర పాలక సంస్థ, నగర ప్రజల సమస్యలను పరిష్కరించుటలోను అభివృద్ధి పనులను సమీక్షించుటలోను పురోగతిని సాధించడమైనది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము, ఈ మధ్య కాలములో నగర పాలక సంస్థ నందు పనిచేయుచున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది అందరినీ ఆంధ్ర ప్రదేశ్ కార్పోరేషన్ ఫర్ అవుట్ సోర్సింగ్ సర్వీసెస్ నందు నమోదు పరచి, ఆ సంస్థ ద్వారా జీతములు చెల్లించుట జరుగుచున్నది. కానీ పై తెలిపిన కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు పనిచేయుచున్న ఇద్దరు టీమ్ లీడర్లు, ఇద్దరు టెక్నికల్ ఆపరేటర్లు, మరియు ఒక నెట్వర్క్ ఇంజనీర్ లకు సంబంధించి కేటగిరీలు లేనందున APCOS నందు నమోదు చేయుట జరగలేదు.

ఇట్టి పరిస్థితులలో, ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ తగు సిబ్బందితో పనిచేయుటకు మరియు నిర్వహణ కొరకు నెలవారీ జాబ్ పద్ధతిపై ఒక సంవత్సర కాలమునకు టెండర్ల ద్వారా ఏజెన్సీను ఏర్పాటుచేయుటకు ప్రతిపాదించడమైనది. దీనికి అవసరమగు రూ.20.49 లక్షలను ఈ క్రింది విధముగా అంచనాలను తయారు చేయడమైనది.

| | |
|---|---|
| కమాండ్ కంట్రోల్ సెంటర్ తగు సిబ్బందితో పనిచేయుటకు మరియు నిర్వహణకు (నెల వారీ జాబ్) 12 - నెలలు x 1,37,500 | 16,50,000 |
| % 18 @ GST | 2,97,000 |
| కాంట్రాక్టర్ ప్రాఫిట్ @ 5% (టెండర్ అదనపు ప్రీమియం కొరకు) | 97,350 |
| S.L ప్రొవిజన్ | 5,000 |
| మొత్తము = | **20,49,350** |

కావున నగర పాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా నగర ప్రజల సమస్యలు సత్వర పరిష్కారమునకు మరియు అభివృద్ధి పనులను సమీక్షించుటకు ఒక సంవత్సర కాలమునకు అనగా ది.01-04-2022 నుండి ది.31-03-2023 వరకు అవసరమగు ఖర్చు రూ.20.49 లక్షల రూపాయలను నగర పాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయు నిమిత్తం ఆమోదము కొరకు స్థాయి సంఘం వారి ముందుంచడమైనది.
(Rc.Voice/910089/22)

10/36- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-05-2022 నుండి ది.31-05-2022వ తేది వరకు ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.
[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, అందరు అధికారులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**ది.08-06-2022 వ తేదీ బుధవారం సాయంత్రం గం.4.00 లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో**

**స్థాయీ సంఘు చైర్ పర్సన్ మరియు మేయర్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

11/37- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-3 పరిధిలో 14వ డివిజన్ లో గల BVR కాంప్లెక్స్ నందు సర్కిల్-III మున్సిపల్ ఆఫీసు కలదు. ఈ ఆఫీసు మూడవ అంతస్తులో వీడియో కాన్ఫరెన్స్ హాల్ కొరకు రూమ్ నిర్మించవలసినదిగా ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారు ఆదేశాలు ఇచ్చివున్నారు.

కావున పైన తెలిపిన BVR కాంప్లెక్స్ నందు సర్కిల్-III మున్సిపల్ ఆఫీసు పైన మూడవ అంతస్తు నిర్మించుటకు అంచనాలను తయారుచేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘుము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S.No. | Name of the work | Est. Amount in Lakhs. |
|---|---|---|
| 1 | Construction of Third Floor building at BVR complex for Video Conference Hall in Circle - III Municipal Corporation office in 14th division. | 31.95 |

పైన తెలిపిన అంచనాకు ఆమోదము కోరుచూ వ్రాసిన ప్రియాంబులును స్ధాయీ సంఘుము వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE-III/110131/2022)

12/38- విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో ఉన్న డా. కె.యల్. రావు హెడ్ వాటర్ వర్క్స్ నందు కృష్ణానది లోని నీరు వర్షాకాలంలో మరియు వరద వచ్చినప్పుడు నీటిలో టర్బిడిటి ఎక్కువ వుండటం జరుగుతున్నది. నీటిలోని టర్బిడిటి తగ్గించటానికి హెడ్ వాటర్ వర్క్స్ నందు గల ఐదు ఫిల్టరేషన్ ప్లాంట్స్ కు (45 MGD) ఆలమ్ ను వినియోగించి టర్బిడిటి తొలగించుట జరుగుచున్నది. దీనివలన నీటిలోని టర్బిడిటి సుమారుగా 80 NTU నుండి 100 NTU వరకు ఉండవచ్చును మరియు ఆలమ్ వినియోగము 5 MT నుండి 8 MT రోజుకు నీటిలోని టర్బిడిటికి తగ్గట్టుగా వినియోగించవలసి యున్నది. ఇప్పుడు 120 MT స్టాక్ వున్నది. ఇప్పుడు వున్న టర్బిడిటికి తగ్గటుగా దీనిని 40 రోజులు వరకు వాడవచ్చును. ఇది కాకుండా 316 MT ఆలమ్ రాబోవు వర్షాకాలములో అవసరమగును.

కావున నగరపాలక సంస్థ నందు గల హెడ్ వాటర్ వర్క్స్ నకు ఆలమ్ అవసరమైయున్న 316 మెట్రిక్ టన్నుల ఆలమ్ (పటిక) నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.39,98,000/- లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు ఈ పని ఖర్చు 2022-23 జనరల్ బడ్జెట్ O/M వాటర్ సప్లై నందు చేపట్టుటకు స్థాయి సంఘుము వారిని కోరుతూ వ్రాయబడిన ఆఫీస్ సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఇ6-108950/2022)

13/39- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 35వ డివిజన్ పరిధిలో గల పెజ్జోనిపేట ప్రాంతంలోని నాడార్ వీధి వెంబడి డేవిడ్ వీధి నుండి ఏలూరు కాలువకు అనుసంధానం చేసే ప్రస్తుత మేజర్ డ్రెయిను సి.కె.రెడ్డి రోడ్డు క్రాస్ చేసి ఏలూరు కాలువ అవుట్ లెట్ పాయింట్ వద్ద దాదాపు 50 మీటర్ల పొడవునా పూర్తిగా పాడైపోయి, వర్షపు నీరు పోవుటకు అంతరాయము ఏర్పడిన కారణంగా అప్ స్ట్రీమ్ లో ఉన్న కాలువ ఫ్లోకు అడ్డంగా ఏర్పడింది. డ్రెయిను ప్రక్కనే ఉన్న ప్రజలకు అసౌకార్యాన్ని కలిగిస్తుంది. ఇదే విషయాన్ని ఉన్నత అధికారులు పైన పేర్కొన్న ప్రదేశాన్ని పర్యవేక్షించి, దీనికి తగు చర్యలు తీసుకోమని ఆదేశించడమైనది.

కావున సి.కె.రెడ్డి రోడ్ కు అడ్డంగా థాయ్ బిస్కెట్ టీ స్టాల్ నుండి ఏలూరు కాలువ అవుట్ లెట్ పాయింట్ వరకు R.C.C కల్వర్ట్ నిర్మించుటకై 2021-22 ఎస్.ఎస్.ఆర్. రేట్లు ప్రకారము 37.18 లక్షలకు అంచనాలు తయారుచేయటమైనది.

సదరు ఖర్చును అనగా రూ.37.18 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు పెట్టుటకు గాను మరియు పాలనపరమైన ఆమోదము కొరకు స్టాండిగ్ కమిటీ వారి ముందు వుంచడమైనది.

(Rc.E6-109065/2022)

14/40- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పూల మార్కెట్ ప్రక్కన ఉన్న నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయములో ప్రజల నుండి అర్జీల స్వీకరణ, స్పందన, కౌన్సిల్ సమావేశాలు మరియు ఇతర ప్రభుత్వ కార్యక్రమములు నిత్యము జరుగుతున్నవి. ఈ కార్యక్రమములలో భాగంగా నగర ప్రజలకు అందుబాటులో ఉండుటకు నిత్యం వి.ఐ.పిలు, పరిపాలన సభ్యులు, నగరపాలక సంస్థ అధికారులు మరియు ఉద్యోగులు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయములో పనిచేయుచున్నారు. నగర ప్రజలు వారి వినతులను సమర్పించుకునేందుకు ప్రధాన కార్యాలయమునకు వందల సంఖ్యలో రాకపోకలు సాగిస్తునారు. అదే విధముగా నగరపాలక సంస్థ పరిధిలో పోలీస్ కంట్రోల్ రూమ్ నకు ఎదురుగా ఉన్న నగరపాలక సంస్థకు చెందిన తుమ్మలపల్లి కళాక్షేత్రములో నిత్యమూ ప్రభుత్వ కార్యక్రమములు జరుగుతున్నవి. ఈ కార్యక్రమములకు వి.వి.ఐ.పిలు, వి.ఐ.పిలు, నగరపాలక సంస్థ అధికారులు మరియు నగర ప్రజలు హాజరు అవడం జరుగుతున్నది.

ఇందుమూలముగా, నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయము, కౌన్సిల్ హాలు మరియు తుమ్మలపల్లి కళాక్షేత్రము నందలి రూములు, కామన్ ఏరియాలు మరియు టాయిలెట్లలో పరిశుభ్రమైన వాతావరణం ఏర్పరచుటకు వీటి నిర్వహణ బాధ్యతలను ప్రైవేటు ఏజెన్సీ (హౌస్ కీపింగ్ సర్వీసెస్) ల ద్వారా చేపట్టడం జరుగుతున్నది. ఈ మూడు ప్రదేశములు అనగా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయము, కౌన్సిల్ హాలు మరియు తుమ్మలపల్లి కళాక్షేత్రములో ఉన్న రూములు, కామన్ ఏరియాలు మరియు టాయిలెట్ల నిర్వహణ కోసం అంచనాలు తయారుచేయబడినవి. అంచనా ప్రకారము వీటి నిర్వహణకు ఒక రోజుకు రూ.8,804/- రూపాయిలుగా వచ్చుచున్నది. దీని ప్రకారము 8 నెలలకు (270 రోజులు x 8,804.00 /ఒక రోజుకు) మొత్తము కలుపుకొని రూ.23,77,080/- గా వచ్చుచున్నది. వీటి అదనముగా టాక్సులు కలుపుకొని మొత్తము 29.00 లక్షలుగా అంచనాలు తయారు చేయబడినవి.

కావున పై కారణాలను పరిగణన లోనికి తీసుకుని నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రధాన కార్యాలయం, కౌన్సిల్ హాలు మరియు తుమ్మలపల్లి కళాక్షేత్రము నందలి రూములు, కామన్ ఏరియాలు మరియు టాయిలెట్ ల నిర్వహణ బాధ్యతలను ప్రైవేటు ఏజెన్సీ నకు (హౌస్ కీపింగ్ సర్వీసెస్) అప్పగించుటకు తయారుచేసిన అంచనా వ్యయము రూ.29,00,000/-లను నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి మంజూరు చేయుటకు పరిపాలనా అనుమతి కొరకు చర్చనీయంశముగా స్థాయి సంఘము వారి ముందు ఉంచడమైనది.
(Rc.E9-110192/2022)

15/41- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో నగర ప్రజలకు, పిల్లలకు, క్రీడా పోటీలలో పాల్గొనే యువతీ యువకులకు వివిధ ఇండోర్ ఆటలకు కావలసిన సౌకర్యములు అందించే కార్యక్రమములో భాగముగా పటమట లోని హై స్కూల్ రోడ్ నందు మరియు లబ్బీపేట లోని నగరపాలక సంస్థకు చెందిన చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం మరియు డి.ఆర్.ఆర్ ఇండోర్ స్టేడియంలను నగరపాలక సంస్థ నిర్వహిస్తోంది. ఈ క్రీడా స్థలములలో నిత్యమూ వి.ఐ.పిలు, నగర ప్రజలు మరియు పిల్లలు ఆడుకొనుటకు అవకాశం కల్పించబడుతున్నది.

వీటిలో భాగముగా, నగరపాలక సంస్థకు చెందిన చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం మరియు డి.ఆర్.ఆర్ ఇండోర్ స్టేడియం నందలి రూములు, కామన్ ఏరియాలు మరియు టాయిలెట్లలో పరిశుభ్రమైన వాతావరణం ఏర్పరచుటకు వీటి నిర్వహణ బాధ్యతలను ప్రైవేటు ఏజెన్సీ (హౌస్ కీపింగ్ సర్వీసెస్) ల ద్వారా చేపట్టడం జరుగుతున్నది. ఈ రెండు ప్రదేశములు అనగా చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం మరియు డి.ఆర్.ఆర్ ఇండోర్ స్టేడియం ఉన్న రూములు, కామన్ ఏరియాలు మరియు టాయిలెట్ల నిర్వహణ కోసం అంచనాలు తయారుచేయబడినవి. అంచనా ప్రకారము వీటి నిర్వహణకు ఒక రోజుకు రూ.7,679.00 రూపాయిలు గా వచ్చుచున్నది. దీని ప్రకారము 8నెలలకు (240 రోజులుx7,679.00/ఒక రోజుకు) మొత్తము కలుపుకొని రూ.18,42,960/- గా వచ్చుచున్నది. వీటి అదనముగా టాక్సులు కలుపుకొని మొత్తము 22.00 లక్షలుగా అంచనాలు తయారు చేయబడినవి.

కావున పై కారణాలను పరిగణన లోనికి తీసుకుని నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం మరియు డి.ఆర్.ఆర్ ఇండోర్ స్టేడియం నందలి రూములు, కామన్ ఏరియాలు మరియు టాయిలెట్ ల నిర్వహణ బాధ్యతలను ప్రైవేటు ఏజెన్సీ నకు (హౌస్ కీపింగ్ సర్వీసెస్) అప్పగించుటకు తయారుచేసిన అంచనా వ్యయము రూ.22,00,000/-లను నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి మంజూరు చేయుటకు పరిపాలనా అనుమతి కొరకు చర్చనీయంశముగా స్థాయి సంఘము వారి ముందు ఉంచడమైనది.
(Rc.E9-110193/2022)

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

**పుర పరిపాలనా శాఖ**

నుండి:
శ్రీ కె.వి.ఆర్.ఆర్.రాజు, బికామ్.,
సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ ఛైర్ పర్సన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**తేది: 08-06-2022**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.08-06-2022 బుధవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ i/c.

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.08-06-2022 బుధవారం సాయంత్రం గం.4.00 లకు జరిగిన**

**స్థాయీ సంఘ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/27 | ధృవపరచచడమైనది. |
| 2/28 | ఆమోదించడమైనది. |
| 3/29 | ఆమోదించడమైనది. |
| 4/30 | ఆమోదించడమైనది. |
| 5/31 | ఆమోదించడమైనది. |
| 6/32 | ఆమోదించడమైనది. |
| 7/33 | ఆమోదించడమైనది. |
| 8/34 | ఆమోదించడమైనది. |
| 9/35 | ఆమోదించడమైనది. |
| 10/36 | రికార్డు చేయడమైనది. |

| అదనపు అంశములు: | |
|---|---|
| 11/37 | **ఆమోదించడమైనది.** |
| 12/38 | **ఆమోదించడమైనది.** |
| 13/39 | **ఆమోదించడమైనది.** |
| 14/40 | **ఆమోదించడమైనది.** |
| 15/41 | **ఆమోదించడమైనది.** |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

**ఎజెండా లోని 10/36 వ అంశమునకు అనుబంధం:**

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.-01-5-2022 నుండి 31-5-2022 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు (1)

| వ. సెం. | వివరములు | 01-5-2022 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-5-2022 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | **జనరల్ ఫండ్స్** | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 54,11,06,340 | 15,01,55,610 | 69,12,61,950 | 22,11,00,590 | 47,01,61,360 |
| b | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 5,33,70,593 | | 5,33,70,593 | | 5,33,70,593 |
| 2 | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 27,02,29,971 | 25,81,04,135 | 52,83,34,106 | 19,21,99,749 | 33,61,34,357 |
| 3 | అమృత్ పథకము | 0 | | 0 | | 0 |
| 4 | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 35,87,78,753 | | 35,87,78,753 | | 35,87,78,753 |
| 5 | 15 వ ఆర్థిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 123,79,04,316 | | 123,79,04,316 | | 123,79,04,316 |
| 6 | **ఇతర ఫండ్స్** | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,28,118 | | 4,28,118 | | 4,28,118 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 4,26,768 | | 4,26,768 | | 4,26,768 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 30,72,180 | | 30,72,180 | | 30,72,180 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 10,55,427 | | 10,55,427 | | 10,55,427 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 1,03,24,133 | | 1,03,24,133 | | 1,03,24,133 |
| 6 | రే (RAY) | 1,09,40,324 | | 1,09,40,324 | | 1,09,40,324 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,58,021 | | 32,58,021 | | 32,58,021 |
| 8 | రోడ్డు గ్రాంట్ (Road Grant) | 16,927 | | 16,927 | | 16,927 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గా ప్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 51,09,049 | | 51,09,049 | 14,14,354 | 36,94,695 |
| 10 | లబ్దిదారుల వాటా (జె .ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 28,72,020 | | 28,72,020 | | 28,72,020 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పథకము (NULM) | 17,43,867 | | 17,43,867 | | 17,43,867 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.-01-5-2022 నుండి 31-5-2022 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు (2)

| వ. నెం. | వివరములు | 01-5-2022 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-5-2022 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,20,649 | | 2,20,649 | | 2,20,649 |
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | | 31,313 | | 31,313 |
| 14 | ఉడా కాలనీ పనులు (UDA Colony Works) | 959 | | 959 | | 959 |
| 15 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 10,40,670 | | 10,40,670 | | 10,40,670 |
| 16 | సి. ఆర్ . డి . ఎ. ఫండ్స్ (CRDA Funds) | 1,99,868 | | 1,99,868 | | 1,99,868 |
| 17 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 86,26,795 | | 86,26,795 | | 86,26,795 |
| 18 | యం పి కేశినేని నాని ఫండ్స్ (M.P.Grant K.Nani) | 35,43,297 | | 35,43,297 | | 35,43,297 |
| 19 | సి యస్ ఆర్ ఫండ్స్ (CSR) | 5,82,177 | 20,13,000 | 25,95,177 | 18,02,817 | 7,92,360 |
| 20 | బి పి యస్ అక్కౌంట్ (BPS Account) | 2,20,516 | | 2,20,516 | | 2,20,516 |
| 21 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | | 13,17,705 | | 13,17,705 |
| 22 | స్వచ్ఛాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 30,091 | | 30,091 | | 30,091 |
| 23 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 29,902 | | 29,902 | | 29,902 |
| 24 | మహిళా పార్లమెంటు సదస్సు 2017 నిర్వహణ కొరకు | 32,524 | | 32,524 | | 32,524 |
| 25 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 75,165 | | 75,165 | | 75,165 |
| 26 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 23,71,696 | | 23,71,696 | | 23,71,696 |
| 27 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | | 1,72,670 | | 1,72,670 |
| 28 | కాలుష్య నియంత్రణ మండలి (PCB) | 1,26,07,769 | | 1,26,07,769 | 96,44,740 | 29,63,029 |
| 29 | అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC) | 1,16,78,740 | | 1,16,78,740 | 1,16,78,740 | 0 |
| 30 | టిడ్కో ఇళ్ళు నిమిత్తము వసూలు చేయబడిన బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ తిరిగి చెల్లించు నిధులు | 4,28,00,000 | 6,00,00,000 | 10,28,00,000 | 9,88,54,000 | 39,46,000 |

| 1-5-2022 నుండి 31-5-2022 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | (3) |
|---|---|---|
| వ.సెం. | జమలు | మొత్తం (రూ ) |
| 1 | పన్నులు | 16,19,11,783 |
| 2 | ఇతర పన్నులు | 4,51,82,458 |
| 3 | డి.పి. యం.ఎస్ | 16,79,33,418 |
| 4 | ఇతరములు | 3,32,32,086 |
| | **మొత్తం** | **40,82,59,745** |
| | | |
| | **<u>ఖర్చులు</u>** | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 11,69,21,172 |
| 2 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 25,37,076 |
| 3 | ఎస్ సి ఎస్ పి బిల్లుల చెల్లింపులు | 22,20,029 |
| 4 | జీత భత్యములు | 68,06,427 |
| 5 | ఇ పి ఎఫ్ & ఇ.ఎస్.ఐ చెల్లింపులు | 10,78,302 |
| 6 | జి ఎస్ టి చెల్లింపులు | 51,87,631 |
| 7 | వాహనముల అద్దె చెల్లింపులు | 5,12,892 |
| 8 | వెహికల్ స్పేర్ పార్ట్స్ & మరమ్మత్తులు | 65,11,696 |
| 9 | టౌన్ ప్లానింగ్ సెక్షన్ "సి" బిల్లులు | 15,000 |
| 10 | ఇంజినీరింగ్ సెక్షన్ "సి" బిల్లులు | 8,89,227 |
| 11 | పి. అర్.ఓ. సెక్షన్ "సి" బిల్లులు | 58,136 |
| 12 | హెల్త్ సెక్షన్ "సి" బిల్లులు | 25,27,560 |
| 13 | విద్యా శాఖ "సి" బిల్లులు | 10,68,210 |
| 14 | సెక్రటరి సెల్ "సి" బిల్లులు | 33,58,970 |
| 15 | లీగల్ సెల్ సెక్షన్ "సి" బిల్లులు | 20,26,800 |
| 16 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ "సి" బిల్లులు | 45,000 |
| 17 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 8,00,092 |
| 18 | టెలిఫోన్ బిల్లులు | 10,01,161 |
| 19 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 1,80,00,000 |
| 20 | పెట్రోల్ కొనుగోలు | 9,75,795 |
| 21 | ఎలిమెంటరీ / సెకండరీ స్కూల్ కంటింజెంట్ స్టాఫ్ వేతనములు | 4,72,414 |
| 22 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 53,80,712 |
| 23 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ కరెంట్ బిల్లులు | 2,53,930 |
| 24 | ఎక్స్ గ్రేషియా చెల్లింపు | 7,00,000 |
| 25 | గౌరవ వేతనము | 4,37,800 |
| 26 | జె. ఎన్. ఎన్. యు. ఆర్. యం. హౌసింగ్ లోన్ చెల్లింపులు | 4,13,14,558 |
| | **మొత్తం** | **22,11,00,590** |

(4)

| విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్ ) పి.డి. అకౌంట్ నెం.8448001020102001001VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. లో మే, 2022 నెలకు గాను పంపబడిన బిల్లుల వివరములు | | |
|---|---|---|
| **వ.నెం.** | **వివరములు** | **మొత్తం (రూ )** |
| 1 | ఎ పి సి ఓ ఎస్ ద్వారా వేతనములు | 19,21,99,749 |
| | **మొత్తము** | 19,21,99,749 |

సం./- ఏలూరి అశోక్ మౌర్య,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

06/06/2022

సెక్రటరీ, I/C
విజయవాడ నగరపాలక సంస్థ.

06/06/22
M3